https://www.youtube.com/watch?v=7r6SIX66k-U&feature=youtu.be

# స్థిరాస్థి కొనుగోలుకు ఎలాంటి భయాలు అక్కర్లేదు

## అన్ని అంశాలు ఆన్‌లైన్‌లో పొందుపరిచాం

- ట్రేడ్ లైసెన్స్ పొందడం ఇక సులభం : మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ టీకే శ్రీదేవి వెల్లడి



**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

స్థిరాస్థి కొనుగోలు చేయాలంటే అనేక భయాలు ఉన్నాయని, తాము చేపట్టిన సంస్కరణల వల్ల ఇప్పుడు ఎలాంటి భయం అక్కర్లేదని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ టికె శ్రీదేవి చెప్పారు. రాష్ట్రంలో ఆస్తుల వివరాలను ఆన్‌లైన్లో పొందుపరిచామన్నారు. నిషేధ, వివాదస్పద, కోర్టులలో పెండింగ్‌లో ఉన్న స్థలాలను కూడా కొనుగోలుదారులు, లీజుదారులు ఆన్‌లైన్లో పరిశీలించి కొనుగోలు చేయవచ్చునన్నారు. మంగళవారం కార్యాలయంలో మున్సిపాలిటీల కమిషనర్లతో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే కార్యక్రమంపై ఆమె సమీక్షించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. ల్యాండ్ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌లో డోర్ నెంబర్‌పై క్లిక్ చేస్తే ఆ ప్రాపర్టీకి సంబంధించిన అన్ని వివరాలు వస్తాయన్నారు. ఆస్తిపన్ను, వాటర్ కనెక్షన్, బిల్డింగ్ అనుమతుల కోసం ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చునన్నారు. ప్రాపర్టీకి జియోట్యాగ్ ఏర్పాటు చేశామని, దీంతో సదరు ప్రాపర్టీకి సంబంధించిన మ్యాపులు, ఫోటోలు కూడా పొందుపరిచినట్టు తెలిపారు. ల్యాండ్ రిజిస్ట్రేషన్ కోసం ఎక్కువ సమయం పడుతుందని, ఆ ల్యాండ్‌కు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్లో పరిశీలించి వెంటనే ప్రాపర్టీ అసెస్ నెంబర్ వస్తుందని, దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ వెంటనే మ్యూటేషన్ పూర్తి అవుతుందన్నారు. ట్రేడ్ లైసెన్స్ కావాలంటే 14 అనవసర డాక్యుమెంట్లు ఇవ్వాల్సి అవసరం ఉండేదని, ఇక నుంచి ఏదైనా గుర్తింపు కార్డు, దరఖాస్తు ఫామ్ నింపి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తే ట్రేడ్ లైసెన్స్ వస్తుందని వివరించారు. సిటిజన్‌చాట్, మీసేవ, స్మార్టు ఫోన్లో కూడా ట్రేడ్‌లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. బిల్డింగ్ అనుమతి కోసం కామన్ ఫామ్ ఏర్పాటు చేశామని, దీంతో బిల్డింగ్‌కు కావాల్సిన అనుమతులన్నీ ఆన్‌లైన్లో పొందవచ్చునని ఆమె వివరించారు.

నవతెలంగాణ
Wed, 23 August 2017
epaper.navatelangana.com/c/21544143

# ఆస్తుల మ్యుటేషన్ ఇక ఈజీ

## ప్రాపర్టీ రిజిస్టర్‌ను రూపొందించిన పురపాలక శాఖ

- ఇంటి నంబర్‌తో క్షణాల్లో వివరాలన్నీ తెలుసుకోవచ్చు
- వెబ్‌సైట్లో యజమాని, ఆస్తి ఫొటోలు, వివాదాల వివరాలు
- గుర్తింపు కార్డు, సేల్ డీడ్ సమర్పిస్తే ట్రేడ్ లైసెన్స్ జారీ
- వెల్లడించిన పురపాలక శాఖ డైరెక్టర్ శ్రీదేవి



**సాక్షి, హైదరాబాద్:** రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో ప్రైవేటు భవనాలు, ఇళ్లు, భూములు తదితర ఆస్తులకు సంబంధించిన సమగ్ర ప్రాపర్టీ రిజిస్టర్ పురపాలికల వారీగా రూపొందించామని రాష్ట్ర పురపాలక శాఖ డైరెక్టర్ డాక్టర్ టీకే శ్రీదేవి తెలిపారు. ఇంటి నంబర్ ఆధారంగా ఆస్తి యజమాని పేరు, ఆస్తికి సంబంధించిన ఫొటోలు, జియో మ్యాపింగ్ లింక్, ఏవైనా ఆస్తి వివాదాలు ఉంటే దానికి సంబంధించిన సమాచారాన్ని పురపాలక శాఖ వెబ్‌సైట్‌లో క్షణాల్లో తెలుసుకోవచ్చన్నారు. జీహెచ్ఎంసీ మినహాయిస్తే రాష్ట్రంలో 12.5 లక్షల ప్రైవేటు ఆస్తులున్నాయని, ఇప్పటి వరకు 11 లక్షల ఆస్తులకు సంబంధించిన సమాచారాన్ని ప్రాపర్టీ రిజిస్టర్‌లో పొందుపరిచామని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 72 పురపాలికల పరిధిలో గల ప్రైవేటు స్థలాల రిజిస్టర్‌ను సైతం రూపొందించామన్నారు. సరళీకృత వ్యాపారం(ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్/ఈఓడీబీ) సంస్కరణల అమల్లో భాగంగా నాలుగు నెలలుగా కసరత్తు చేసి ఈ కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చామన్నారు. రాష్ట్రంలోని పురపాలికల కమిషనర్లతో మంగళవారం ఆమె పురపాలక శాఖ డైరెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు.

### అందుబాటులోకి ‘సిటిజన్ బడ్డీ’

ట్రేడ్ లైసెన్స్‌ల జారీ, ఇళ్ల నిర్మాణ అనుమతులు, కుళాయి కనెక్షన్లు తదితర సేవలను మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పురపాలికల్లో సత్వరంగా అందించేందుకు మూడు విధానాలను అమలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ‘సిటిజన్ బడ్డీ’మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టామని, ఇప్పటికే 18 వేల మంది ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని, 10 వేల మంది క్రియాశీలకంగా వినియోగిస్తున్నారని తెలిపారు. పురపాలికల్లోని పౌర సేవా కేంద్రాలు, మీ-సేవా కేంద్రాలతో పాటు పురపాలక శాఖ వెబ్‌సైట్ ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకుని పై సేవలు పొందవచ్చన్నారు. నిర్దేశించిన గడువులోగా అన్ని సేవలందిస్తామని, జాప్యం చేసే అధికారులపై ‘టీఎస్-ఐపాస్’తరహాలో చర్యలు తీసుకుంటామన్నారు. గుర్తింపు కార్డు, సేల్ డీడ్‌ను సమర్పిస్తే చాలు కొత్త పరిశ్రమలు, వ్యాపారాల ఏర్పాటుకు ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేస్తామన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే 15 రోజుల్లో భవన నిర్మాణ అనుమతులు జారీ చేస్తామని చెప్పారు. దరఖాస్తు పురోగతి స్థితిని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని, దరఖాస్తులో సమాచార లోపముంటే ఆన్‌లైన్‌లో సరిదిద్దుకోవచ్చని తెలిపారు.

### సత్వరం ఆస్తుల మ్యుటేషన్ పూర్తి..

సాధారణ పౌరులతో పాటు పరిశ్రమల స్థాపన, వ్యాపార అవసరాల కోసం ఆస్తులు కొనుగోలు చేసే వారికి ఈ సమాచారం ఉపయుక్తంగా ఉంటుందని శ్రీదేవి చెప్పారు. యాజమాన్య హక్కుల మార్పిడికి, ఆస్తుల మ్యుటేషన్‌ను సత్వ రం పూర్తి చేసేందుకు ప్రాపర్టీ రిజిస్టర్ ఉపయోగపడుతుందన్నారు. యాజమాన్య హక్కులకు సంబంధించిన కోర్టు కేసుల వివరాలు ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ శాఖ వద్దే ఉండేవని, పురపాలికలు, రెవెన్యూ శాఖల వద్ద లేకపోవడంతో నగరాలు, పట్టణాల్లో ఆస్తులు కొనుగోలు చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రాపర్టీ రిజిస్ట్రర్‌తో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు.

సర్వీస్ రూల్స్ లేమి, విద్యార్హతలు, జోన్లు, జిల్లాల వారీగా విభజన తదితర అంశాలపై సమగ్ర వివ ... భారీగా ఉద్యోగ ఖాళీలు ఉన్న డీఎస్సీ, గ్రూప్ 3, ... చేయనున్నదని తెలిసింది.



# ఆన్‌లైన్‌లో పట్టణాల ఆస్తుల వివరాలు

- 72 పట్టణాల్లో సమగ్ర భూవివరాల పట్టిక సిద్ధం
- 12.5 లక్షల ఇండ్ల సమాచారం నమోదు
- ఇంటిపై న్యాయవివాదం ఉన్నా తెలుస్తుంది
- మీడియాకు వెల్లడించిన సీడీఎంఏ శ్రీదేవి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని 72 పట్టణాల సమగ్ర భూవివరాల పట్టిక (కాంప్రిహెన్సివ్ ల్యాండ్ రిజిస్ట్రీ)ను సిద్ధం చేశామని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి తెలిపారు. వ్యాపారులు, ప్రజలు రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో స్థలాలు కొనుక్కోవడానికి మార్గం సుగమం చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 72 పట్టణ, స్థానికసంస్థల్లోని సుమారు 12.5 లక్షల ఆస్తుల వివరాలను ఇందులో నమోదు చేశామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) కార్యాలయంలో ఆమె మీడియాకు వివరాలు వెల్లడించారు. ఎవరైనా ఇల్లు కొనుగోలు చేయాలంటే సీడీఎంఏ వెబ్‌సైట్‌లో 'నో ప్రాపర్టీ డిటెయిల్స్'పై క్లిక్ చేసి కార్పొరేషన్ లేదా మున్సిపాలిటీలో ఇంటి నంబర్ లేదా ఆస్తిపన్ను మదింపు క్రమసంఖ్య వివరాలు నమోదు చేస్తే ఆ ఇంటికి సంబంధించిన సమగ్ర వివరాలు తెలుస్తాయన్నారు. ఇంటి యజమాని ఎవరు? ఆస్తి పన్ను చెల్లించారా? ఆ ఇంటిపై కోర్టు కేసులు పెండింగులో ఉన్నాయా? ఇతరత్రా న్యాయ వివాదాలున్నాయా? వంటివి తెలుస్తాయని ఆమె తెలిపారు. ఆ ఇంటికి సంబంధించిన ఈసీ వివరాలు కూడా తెలుసుకోవచ్చని చెప్పారు.

**గూగుల్ మ్యాపుల సాయంతో..:** రాష్ట్రంలోని 72 పట్టణాల్లో 11 లక్షల ఇండ్లను జియో ట్యాగింగ్ చేశామని సీడీఎంఏ శ్రీదేవి తెలిపారు. ఈ ప్రక్రియ 91 శాతం పూర్తయిందని, మిగితా లక్షన్నర ఇండ్లను దీని పరిధిలోకి తీసుకొస్తామన్నారు. సులభతర వాణిజ్య విధానంలో అతివేగంగా అడుగులు ముందుకేస్తున్నామని, ఇకనుంచి పట్టణ స్థానిక సంస్థల్లో కొత్త వ్యాపారులు సులువుగా అనుమతులు తీసుకోవచ్చని చెప్పారు. గతంలో ఉన్న 14 పత్రాలస్థానంలో రెండు పత్రాలకు పరిమితం చేశామని వెల్లడించారు. ఓటరు గుర్తింపు కార్డు లేదా పాన్‌కార్డు, లీజు అగ్రిమెంట్ వంటివి పొందుపరిస్తే రెండువారాల్లో అనుమతి ఇస్తామన్నారు.

## సిటిజన్స్ బడ్డీ యాప్




పట్టణ ప్రజలకు మరింత చేరువ కావాలన్న ఉద్దేశంతో ప్రత్యేకంగా 'సిటిజన్ బడ్డీ' మొబైల్ యాప్‌ను సీడీఎంఏ అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా పట్టణ ప్రజలు అన్నిరకాల సేవలను పట్టణ స్థానిక సంస్థల నుంచి అందుకోవచ్చు. ఏదైనా సమస్య వస్తే ఫిర్యాదు చేయవచ్చు. ఆస్తిపన్ను సులువుగా కట్టుకోవచ్చు. ఇందుకోసం ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ వంటి పలు ప్రైవేట్ బ్యాంక్‌లతో సీడీఎంఏ అవగాహన కుదుర్చుకున్నది. ఇందుకోసం గూగుల్ ఆండ్రాయిడ్ ఫోన్లలో 'సిటిజన్ బడ్డీ' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే సరిపోతుంది. దీనివల్ల అనేక ప్రయోజనాలున్నాయి. కాలనీలో పారిశుద్ధ్య కార్మికులు డ్రైనేజీ శుభ్రం చేయకపోతే.. ఫొటో తీసి ఈ యాప్ ద్వారా పంపిస్తే చాలు.. వెంటనే సంబంధిత కమిషనర్‌కు సమాచారం చేరుతుంది. ఫలితంగా, ఆ సమస్య సులువుగా పరిష్కారమవుతుంది.



RS

derabad on Tuesday

## C hearing on EET common unselling today

**RESS NEWS SERVICE**
lerabad

vision bench of Hydera- IC adjourned the hearing ednesday the case filed enging a letter issued by e directing both varsities nduct common counsel- or seats of NEET-Super ality-2017 at national lev- e bench will adjudicate of non-local quota and elated issues on Wednes- n Aug 17, bench stayed unselling of NEET for ion to DM/MCh cours- lleges affiliated to NTR sity of Health Sciences and Kaloji Narayana iversity of Health Sci- n TS. Petitioners con- that admission to pro- l courses in TS and AP erned by Presidential sued in exercise of the onferred under Consti- Article 371-D.

ON CDMA

# IULR with info on 72 ULBs to go online soon

**EXPRESS NEWS SERVICE**
@ Hyderabad

THE Integrated Urban Land Registry (IULR) for 72 Urban Local Bodies (ULBs) will soon be uploaded on Commissioner and Director of Municipal Administration website (CDMA). IULR will contain the complete information regarding a property with reference to its geospatial information, structure, tax, registration details and would benefit entrepreneurs, buyers and others interested in purchasing properties.

"Of the 12.5 lakh properties in the 72 ULBs, barring GHMC, land records for 11 lakh are ready with land details and people can check them online," director of Telangana Municipal Administration, TK Sreedevi said. Addressing a press conference on Tuesday, she said that data pertaining to 11 lakh properties have been updated and photos have been uploaded in coordination with National Remote Sensing Centre.

Sreedevi said applicants who want new trade license or renew old ones will just have to submit only two documents now — photo-identity proof such as Aadhaar card in case of an individual and income tax Permanent Account Number or Incorporation Certificate in case of business. Other document is lease deed or legal occupancy.

Speaking about the pending mutations, she said the same is being cleared on priority basis. Of the 5,000 pending mutations, 3,000 have been cleared.

The CDMA has also developed a common application by simplifying the procedures of issuing online building permissions through DPMS in ULBs.